క్లుప్తంగా

నేటితో ముగియనున్న గడువు



రాజాపూర్: రైతుబీమా పథకంలో నమోదు చేసుకునేందుకు శనివారంతో గడువు ముగియనుందని మండల వ్యవసాయశాఖ అధికారి నరేందర్ తెలిపారు. శుక్రవారం మండలంలో రైతుల నుంచి దరఖాస్తులు తీసుకున్నట్లు వివరించారు. మండలంలోని గ్రామాల్లో ఇంకా రెండు వేలమంది రైతులు బీమా చేసుకోలేదని అన్నారు.

నోట్‌పుస్తకాల పంపిణీ

జడ్చర్ల టౌన్: పట్టణంలోని జీఎల్‌ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం వాసవీక్లబ్, వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో 200 మంది విద్యార్థులకు నోట్‌పుస్తకాలను అందజేశారు. సామాజిక సేవలో భాగంగా కార్యక్రమం నిర్వహించినట్లు వాసవీ క్లబ్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ తెలిపారు. అదేవిధంగా సిమెంట్ బెంచీలను వితరణ చేసినట్లు వివరించారు. వనితాక్లబ్ అధ్యక్షురాలు పద్మలీల, ప్రవీణ్, వినోద్, రేఖ, జ్యోతి, గీత, అధ్యాపకులు వసుంధర, కవిత, విద్యాసాగర్, పాపిరెడ్డి, కోదండరామయ్య పాల్గొన్నారు.

పరిశ్రమపై ఫిర్యాదు

రాజాపూర్: మండల పరిధిలోని గుండ్లపొట్లపల్లిశివారులో ఉన్న ఓపరిశ్రమ నుంచి కాలుష్యం వెలుదుతుండడంతో ఇబ్బందుల పాలు అవుతున్నామని గ్రామస్తులు శుక్రవారం అన్నారు. ఈ మేరకు గ్రామానికి చెందిన యాదయ్య ముదిరాజ్, మాసయ్య ముదిరాజ్, శ్రీకాంత్ ముదిరాజ్‌లు పొలుషన్ కంట్రోల్‌బోర్డు ఈఈకి ఫిర్యాదు చేసినట్లు వివరించారు. కలుషిత నీరు బయటికి వదులుతుండటంతో పొలాలు దెబ్బతింటున్నాయని, గ్రామ సమీపంలోని వాగులో చేపలు మృత్యువాత పడుతున్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఎంపీపై కేసు నమోదు చేయాలి

మహబూబ్‌నగర్ రూరల్: బీజేపీ ఎంపీ సోయం బాపురావు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ దాడి లంబాడి హక్కుల సాధన సమితి రాష్ట్ర కార్యదర్శి దేవావత్ సోను భట్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని వ్యాఖ్యలు చేసిన ఆయనపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

సుప్రీం తీర్పుపై హర్షం

జడ్చర్ల టౌన్: రాహుల్‌గాంధీ కేసు విషయంలో సుప్రీం కోర్టు స్టే విధిస్తూ శుక్రవారం ఇచ్చిన తీర్పుపై టీపీసీసీ సభ్యుడు అశోక్‌యాదవ్, అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే ఎం చంద్రశేఖర్ వేర్వేరు ప్రకటనల్లో హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రజల తరపున నిలదీస్తున్నందున రాహుల్ గాంధీపై కేంద్రం కక్ష పూరిత చర్యలకు పాల్పడిందని పేర్కొన్నారు.
మహమ్మదాబాద్: సుప్రీం కోర్టులో రాహుల్‌గాంధీకి ఉపశమనం లభించడం పై మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేఎం నారాయణ శుక్రవారం ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కోర్టు తీర్పు బీజేపీకి చెంపపెట్టు అని తెలిపారు.

బాధితులకు పరామర్శ

చిన్నచింతకుంట: గూడూర్‌కి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మహమ్మద్ రఫీక్ భార్య జహిదా బేగం అనారోగ్యంతో బుధవారం మరణించగా విషయం తెలుసుకున్న పార్టీ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన వెంట మండల అధ్యక్షుడు నరేందర్‌రెడ్డి, గూడూర్ శేఖర్ తదితరులు ఉన్నారు.

బీటీరోడ్డుకు పగుళ్లు



అడ్డాకుల: చక్రాపూర్ బీటీరోడ్డుకు పగుళ్లు ఏర్పడ్డాయి. జాతీయ రహదారి-44 నుంచి చక్రాపూర్ మీదుగా లక్ష్మీంపల్లి రోడ్డు వరకు ఇటీవల పాత రోడ్డుపై బీటీ రెన్యూవల్ పనులు చేపట్టారు. ప్రస్తుతం చక్రాపూర్ వరకు పనులు పూర్తయ్యాయి. రెన్యూవల్‌కు రూ.2.45కోట్లు మంజూరయ్యాయి. కాగా ఇటీవల చక్రాపూర్ వరకు పనులు చేయించగా ప్రస్తుతం అక్కడక్కడా బీటీరోడ్డుపై పగుళ్లు ఏర్పడ్డాయి. వేసిన కొద్ది రోజులకే పగుళ్లు ఏర్పడడంతో కనకాపూర్, చక్రాపూర్ గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విషయంపై పంచాయతీరాజ్ ఏఈ లక్ష్మణ్‌గౌడ్‌ను సంప్రదించగా గ్రామస్తులు తన దృష్టికి తెచ్చారని అన్నారు. ఇటీవల పరిశీలించాని, ఇంకా పనులు చేయాల్సి ఉందన్నారు. ఆ సమయంలో పగుళ్ల వద్ద పనులు చేయిస్తానని పేర్కొన్నారు.

సామర్థ్యాలు పెంపొందించాలి



హన్వాడ ఎమ్మార్సీలో మాట్లాడుతున్న డీఈఓ రవీందర్



మూసాపేటలో ఏఎంఓ శ్రీనివాస్ దంపతులకు సన్మానం

హన్వాడ: విద్యార్థులకు విద్యాబోధనలో చక్కటి అక్టివిటీస్‌తో మెలకువలు నేర్పి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దాలని, విద్యాపరంగా ఉపాధ్యాయులు మండలాన్ని మోడల్‌గా తీర్చిదిద్ది రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకురావాలని జిల్లా విద్యాధికారి రవీందర్ ఆకాంక్షించారు. శుక్రవారం స్థానిక ఎమ్మార్సీలో జరిగిన ఎఫ్‌ఎల్‌ఎన్ శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు సులభపద్దతిలో బోధన చేయాలన్నార. వారిలోని నైపుణ్యాన్ని గుర్తించాలని సూచించారు. ఉపాధ్యాయులు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. విద్యాభోదనలో ప్రత్యేకతను చాటుకోవాలన్నారు. మండల విద్యాధికారి రాజునాయక్, జీహెచ్‌ఎంలు విజయ్‌భాస్కర్, మురళీకృష్ణ, ఎస్‌ఆర్‌జీ మధుసూదన్ రెడ్డి, డీఆర్‌పీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.
అడ్డాకుల: ప్రభుత్వ పాఠశాలలను మరింత బలోపేతం చేయడానికి తరగతుల వారీగా విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని ఏఎంఓ శ్రీనివాస్ సూచించారు. మూసాపేట మండల కేంద్రంలోని ఎంఆర్‌సీలో ఎఫ్‌ఎల్‌ఎన్ తొలిమెట్టుపై ఉపాధ్యాయులకు తెలుగు, గణితం, ఇంగ్లీష్‌పై రెండు రోజుల శిక్షణ కార్యక్రమానికి శుక్రవారం హాజరై మాట్లాడారు. నాణ్యమైన విద్యను అందించడం కోసం ఉపాధ్యాయులకు పీరియడ్ ప్లాన్స్, విద్యార్థులకు అభ్యసన పత్రాలు అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణను ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఏఎంఓ దంపతులను ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వర్‌రెడ్డి, నోడల్ అధికారి గోపాల్, ఆర్‌పీలు రాఘవేందర్, సురేష్, వెంకటేష్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు రవి నాయక్, లక్ష్మణ్‌గౌడ్, భాస్కర్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

భూత్పూర్: పట్టణంలోని సాహితీ కాన్సెప్ట్ స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. మూన్‌సూన్ మెడికల్ ఆయూష్ యునాని వారి ఆధ్వర్యంలో డా. జహీరోద్దీన్, ఎండి షాబాద్ అహ్మద్ ఆధ్వర్యంలో పరీక్షలు చేసి అవసరమైన వారికి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. మున్సిపల్ చైర్మన్ బస్వరాజ్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ సత్యం, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

ఆర్థికసాయం

అడ్డాకుల: కందూర్, కన్మనూర్ గ్రామాల్లో ఇద్దరు వ్యక్తులు మరణించగా జెడ్పీటీసీ సభ్యుడు ఎస్.రాజశేఖర్‌రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.ఈ మేరకు బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం ప్రకటించారు. మొత్తం రూ.15వేలను పంపడంతో స్థానిక నాయకులు ఆయా కుటుంబాలకు శుక్రవారం అందించారు. సర్పంచ్‌లు సుమతమ్మ, శ్రీకాంత్ లతో పాటు నాయకులు ఉన్నారు.

ఎస్సీ ధ్రువపత్రాలు జారీ చేయించండి

మహబూబ్‌నగర్ రూరల్: మదాసీ, మదారి కురువలకు ఎస్సీ కుల ధ్రువీకరణ పత్రాల జారీ చేయడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని నాయకులు అన్నారు. ధ్రువీకరణ పత్రాలు జారీ చేయించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, కృష్ణమోహన్‌రెడ్డి, ఆల వెంకటేశ్వర్ రెడ్డి, చిట్టెం రామ్మోహన్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, మర్రి జనార్దన్‌రెడ్డి, శాసన మండలి సభ్యుడు చల్లా వెంకట్రామిరెడ్డిలకు విన్నవించారు. ఈ మేరకు వారిని మదాసీ కురువ ఎస్సీ సంక్షేమ సంఘాల ఐక్యవేదిక నాయకులు శుక్రవారం అసెంబ్లీ వద్ద కలిశారు. జాతీయ ఎస్సీ కమిషన్ సిఫారసులను లెక్కచేయకుండా అధికారులు తప్పుడు పత్రాలు జారీ చేస్తూ అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యను పరిష్కరించడానికి జిల్లా శాసన సభ్యులు ప్రభుత్వంతో చర్చించాలన్నారు. అసెంబ్లీలో చర్చకు తీసుకురావాలని విన్నవించినట్లు పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విజయ్ కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు రంగన్న, ఐక్యవేదిక నాయకులు వెంకట్రాములు, జెడ్పీటీసీ రాజశేఖర్, సత్యస్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

సొంత వాహనాలు తొలగించేవరకు పోరాటం

జెడ్పీసెంటర్(మహబూబ్‌నగర్): జిల్లా వ్యాప్తంగా మండల అధికారులు సొంత వాహనాలను వాడుకుంటూ తమలాంటి వారికి అన్యాయం చేస్తున్నారని తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ హైర్ వెహికిల్స్ అసోసియేషన్స్ జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ అన్నారు. ఓన్ ప్లేట్ వాహనాలను వాడుకొంటూ బిల్లులు కాజేస్తున్నారని ఆరోపించారు. వెంటనే మండల అధికారులు సొంత వాహనాలను తొలగించాలని, అప్పటివరకు పోరాటం చేస్తామన్నారు. ఈ మేరకుశుక్రవారం అడిషనల్ కలెక్టర్ మోహన్‌రావుకు వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో యూనియన్ అడిషనల్ సెక్రటరీ రమేష్‌నాయక్, ట్రేజరీ రఘుగౌడ్, విజయ్‌కుమార్, ఆంజనేయులు, నిరంజన్, రవి, కేశవులు పాల్గొన్నారు.

వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

జడ్చర్ల టౌన్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేస్తోందని జెడ్పీ వైస్‌చైర్మన్ యాదయ్య అన్నారు. గంగాపురం ఆరోగ్యకేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం ఏర్పాటుకు ముందు పీహెచ్‌సీల పరిస్థితి అధ్వానంగా ఉండేదన్నారు. ప్రస్తుతం ఎంతో అభివృద్ధి చెందాయన్నారు. ఆరోగ్య ఉపకేంద్రాలను పల్లెదవాఖానలుగా మార్చి అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. మున్ముందు మరిన్ని చర్యలు చేపట్టనున్నట్లు వివరించారు. ఆస్పత్రి ఆవరణలో మొక్కలు నాటారు. మార్కెట్ కమిటీ చైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, ఎంపీడీఓ ఉమాదేవి, వైద్యులు శివకాంత్, షాజహాన్, మాజీ వైస్ ఎంపీపీ రాములు, నాయకులు పాల్గొన్నారు.



మొక్క నాటుతున్న జెడ్పీ వైస్‌చైర్మన్

వాల్‌పోస్టర్ విడుదల

మహబూబ్‌నగర్ న్యూటౌన్: కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈ నెల 9, 10 తేదీల్లో మహా ధర్నా నిర్వహించనున్నారు. ఈ మేరకు కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మాకం రామ్మోహన్ పిలుపునిచ్చారు. శుక్రవారం మహాధర్నా వాల్‌పోస్టర్ విడుదల చేశారు. బీజేపీ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందన్నారు. గద్దె దింపేందుకు కార్మికులు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. నాయకుడు నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా జమీర్

భూత్పూర్: పట్టణ కాంగ్రెస్ మైనార్టీసెల్ అధ్యక్షుడిగా జమీర్ నియమితులయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఈ మేరకు కార్యక్రమం నిర్వహించారు. జిల్లా మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఫయాజ్ జమీర్‌కు నియామక పత్రం అందజేశారు. లిక్కి విజయ్ గౌడ్ తదితరులు ఉన్నారు.

ఈత వనాల అభివృద్ధికి కృషి



కారుకొండలో మొక్కలు నాటుతున్న ఎక్సైజ్ సిబ్బంది

నవాబుపేట: ఈత వనాలను అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా కృషి చేస్తోందని ఎక్సైజ్ ఎస్‌ఐ కరుణ తెలిపారు. శుక్రవారం కారుకొండలో ఈత మొక్కలు నాటే కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంలో భాగంగా ప్రతి గ్రామంలో ఈత మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈత వనాలతో గౌడ సంఘం వారికి ఉపయోగకరమని వివరించారు. మొక్కల పెంపకంలో ప్రభుత్వం 5 సంవత్సరాల పాటు సంరక్షణకు కావాల్సిన నిధులు అందిస్తుందని పేర్కొన్నారు. పోలీసు సిబ్బందితో పాటు గౌడ సంఘం నాయకులు నారాయణ, రాములు, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.
జడ్చర్ల టౌన్: ప్రతి ఇంటివద్ద ఆరు మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపాలిటి పరిధిలోని 11, 8వ వార్డుల్లో ఇంటింటికీ మొక్కల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. భావితరాలకు మంచి వాతావరణం అందించాలంటే ఇప్పటినుంచే బాధ్యతగా మొక్కలు నాటి పరిరక్షించాలన్నారు. పిల్లలకు వారి జన్మదినాలు, శుభకార్యాల సమయంలో మొక్కలు నాటే అలవాటు చేయాలన్నారు. వైస్‌చైర్‌పర్సన్ సారిక, జ్యోతి పాల్గొన్నారు.



జడ్చర్లలో మొక్కల పంపిణీ

బీసీ జనగణన చేపట్టాలి

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: దేశ వ్యాప్తంగా వెంటనే బీసీ జనగణన చేపట్టాలని నాయకులు అన్నారు. బీసీ పొలిటికల్ జేఏసీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో శనివారం పాలమూరు యూనివర్సిటీ గేటు ఎదుట ఒకరోజు దీక్ష చేపట్టనున్నట్లు శుక్రవారం వివరించారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. కేంద్రం జనగణన చేపడితే బీసీలకు న్యాయం జరిగే అవకాశం ఉందని అన్నారు. బీసీ సంఘాల నాయకులు మద్దతు తెలియజేయాలన్నారు. నాయకులు అధ్యాపకులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన పంచాయతీ కార్మికులు

హన్వాడ: పంచాయతీ కార్మికులు తమ సమస్యల సాధన కోసం హైదరాబాద్‌లో నిరసన కార్యక్రమానికి తరలివెళ్లారు. కార్మికులు బాలకిష్టయ్య, రంగయ్య, లింగయ్య, రామయ్య, చిన్నమ్మ, వెంకటయ్య, వెంకట్రాములు, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పోటీలు

మహబూబ్‌నగర్ ఎడ్యుకేషన్: జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు వకృత్వ పోటీలు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో పలువురు విద్యార్థులు పాల్గొని ప్రతిభ చాటారు. సహపాఠ్య కార్యక్రమాల్లో భాగంగా వివిధ ఎంపికలు చేపట్టారు. ప్రిన్సిపాల్ దశరథ్‌రాం, ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ఏపీసింగ్, దేవేంద్రకుమార్ పాల్గొన్నారు.

యాదాద్రిలో సామూహిక హరినామ సంకీర్తన



యాదాద్రి ఆలయ ప్రాంగణంలో కీర్తనలు ఆలపిస్తున్న భజన మండలి సభ్యులు

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ: తిరుమలలో మాదిరిగా యాదాద్రిలోనూ నిత్యం అఖండ హరినామ సంకీర్తన కార్యక్రమం చేపట్టాలని స్థానిక 16వ వార్డు లోని బోయపల్లికి చెందిన శ్రీ శివ రామాంజనేయ భజన మండలి సభ్యులు అన్నారు. ఈ మేరకు యాదాద్రి ఆలయ ప్రాంగణంలో శుక్రవారం తెలంగాణ జానపద వృత్తికళాకారుల సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన సామూహిక అఖండ హరినామ సంకీర్తనలో పాల్గొన్నారు. లక్ష్మీనరసింహస్వామి కీర్తనలు ఆలపించారు. అనంతరం మాట్లాడుతూ హరినామ సంకీర్తన కోసం వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు. భజన మండలి సభ్యులు బి.రామచంద్రయ్య, జి.భగవాన్, బి.కృష్ణయ్య, కె.సంజీవయ్య, కె.నర్సింహులు, ఎ.వెంకటయ్య, వి. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పసుపు కొమ్ములతో ప్రత్యేక అలంకరణ



ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

జడ్చర్ల టౌన్: అధిక శ్రావణమాస శుక్రవారం పురస్కరించుకుని పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో అమ్మవారికి పసుపుకొమ్ములతో వెంకటేశ్వరస్వామి అలంకరణ చేశారు. ప్రజలంతా సుఖశాంతులతో ఉండాలని పసుపుకొమ్ములతో అలంకరించినట్లు ఆర్యవైశ్యసంఘం పట్టణ అధ్యక్షుడు కొ్ట్రమధు, ఆలయ అధ్యక్షుడు దాచేపల్లి చంద్రయ్య తెలిపారు. అంతకుముందు అమ్మవారికి సామూహిక కుంకుమార్చన, అభిషేకాలు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.
దేవరకద్ర: మండల కేంద్రంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయంలో శుక్రవారం సాయంత్రం ఘనంగా పల్లకీసేవ చేపట్టారు. అమ్మవారిని ప్రత్యేంగా అలంకరించి పూజలు నిర్వహించారు. మహిళలు సామూహిక కుంకుమార్చన, లలితా సహస్ర పారాయణం నిర్వహించారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు



బాలానగర్‌లో వాహనాలు నిలపకుండా మార్కింగ్ చేయిస్తున్న ఎస్‌ఐ

రాజాపూర్: ట్రాఫిన్ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా వాహనాలను రోడ్డుపక్కల ఎక్కడ పడితే అక్కడ నిలిపితే కఠిన చర్యలు తప్పవని బాలానగర్ ఎస్‌ఐ శ్రీనివాస్ హెచ్చరించారు. బాలానగర్ మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలోవాహనదారులకు శుక్రవారం అవగాహన కల్పించారు. రోడ్డుపై వాహనాలు నిలపకుండా మార్కింగ్ చేయించారు.
అడ్డాకుల: ఎస్‌ఐ మాధవరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై శుక్రవారం వాహనదారులకు రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. విద్యుత్ ఉద్యోగులకు హెల్మెట్ ఆవశ్యకత గురించి వారి కార్యాలయం వద్ద వివరించారు.
చిన్నచింతకుంట: మండల కేంద్రంలో శుక్రవారం ఎస్‌ఐ ఆర్ వెంకటేశ్వర్లు ఆధర్యంలో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలను తనిఖీ చేశారు. ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.



అడ్డాకులలో..



చిన్నచింతకుంటలో..

తల్లిపాలు అమృతం వంటివి

స్టేషన్ మహబూబ్‌నగర్: జిల్లా కేంద్రం బాయమ్మతోట అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ పద్మ, హెల్త్ సూపర్‌వైజర్ మణికుమారి పాల్గొని తల్లిపాల ప్రాధాన్యత గురించి వివరించారు. తల్లిపాలు బిడ్డకు అమృతం లాంటిదని, బిడ్డపుట్టగానే గంటలోపే ముర్రుపాలు పట్టించాలన్నారు. కార్యక్రమంలో న్యూటౌన్, బాయ్యమ్మతోట, రాజేంద్రనగర్, న్యూప్రేమ్‌నగర్ అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.
రాజాపూర్: ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నరేంద్రమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం రంగారెడ్డిగూడ పంచాయతీ పరిధిలోని రాయికుంట తండా, సింగమ్మగూడ తండా, ఇస్లావత్‌తండాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్

ఇంటి నిర్మాణానికి సహకారం



చిన్నచింతకుంట: పల్లమరి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ కార్యకర్త దండు చంద్రయ్య భార్య పల్లవికి ఇంటి నిర్మాణానికి ఎమ్మెల్యే ఆలవెంకటేశ్వర్‌రెడ్డి సొంత నిధులతో ఇచ్చిన రూ.లక్ష ఆర్థికసాయాన్ని శుక్రవారం ఎంపీపీ హర్షవర్ధన్‌రెడ్డి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు ఎమ్మెల్యే అండగా ఉంటాడన్నారు. దండు చంద్రయ్య కొన్ని రోజుల క్రితం అనారోగ్యంతో మృతిచెందాడని వివరించారు. దీంతో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే అండగా నిలిచాడని వివరించారు. సర్పంచ్ రవీందర్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

ఆస్పత్రి మంజూరుపై సంబరాలు



దేవరకద్ర: నియోజకవర్గ కేంద్రానికి వంద పడకల ఆస్పత్రిని మంజూరు చేస్తూ జీవో విడుదల చేసిన సందర్భంగా శుక్రవారం బీఆర్‌ఎస్ నాయకులు దేవరకద్రలో సంబరాలు చేపట్టారు. ఆధునిక వైద్య సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి కృషి ఫలితమేనని కొనియాడారు. బైక్‌ర్యాలీ నిర్వహించి జేజేలు పలికారు. కొత్త బస్టాండ్ చౌరస్తాలో సీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావు, ఎమ్మెల్యే ఆల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు జట్టి నర్సింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీకాంత్‌యాదవ్, నాయకులు నరేందర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, కొండారెడ్డి, చల్మారెడ్డి, యుగంధర్, శివానంద్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

చిన్నచింతకుంట: రుణమాఫీ ప్రకటించినందుకుగానూ శుక్రవారం దమగ్నాపురలో బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచుకొని ఆనందం వ్యక్తం చేశారు. రైతు సమన్వయ కమిటీ జిల్లా మెంబర్ కరుణాకర్‌రెడ్డి, డాక్టర్ సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





నందిపేట నుంచి పొన్నకల్ వెళ్లే రోడ్డు



దాసర్‌పల్లి నుంచి చెన్నంపల్లి వెళ్లే రోడ్డు



వేముల నుంచి దాసర్‌పల్లి వెళ్లే రోడ్డు

ప్రమాదకరంగా మలుపులు

అడ్డాకుల: మూసాపేట, అడ్డాకుల మండలాల్లోని పలు గ్రామాలకు వెళ్లే బీటీ రోడ్లు ప్రమాదకర మలుపులు తిరిగి ఉన్నాయి. ప్రధానంగా హైవే నుంచి పొన్నకల్‌కు, వేముల నుంచి దాసర్‌పల్లి గ్రామానికి వెళ్లే రోడ్లు ప్రమాదకరంగా ఉన్నాయి. నందిపేట, చెన్నంపల్లి, కన్మనూర్, ముత్యాలంపల్లి రోడ్లు కూడా మలుపులు తిరిగి ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ముత్యాలంపల్లిలోని పాఠశాల వద్ద మలుపులో గతంలో ఓ భారీ లారీ అదుపు తప్పి పడిపోయింది. కన్మనూర్ మలుపులో గతేడాది ఆటో బోల్తాపడి పలువురు గాయపడ్డారు. దీంతో మలుపుల వద్ద సూచిక బోర్డులు, వేగనిరోధకాలను ఏర్పాటు చేయాలని ప్రజలు అంటున్నారు.